ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర - విజయనగరం: నెల్లిమర్ల మండల పరిధిలోని ఈవిఎం గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బుధవారం తనిఖీ చేశారు. గోదాము షట్టర్లకు, లోపలి గదులకు వేసిన సీళ్లను, తాళాలను తీయించి, లోపల ఉన్న ఈవిఎం ట్రంకు బాక్సులను తనిఖీ చేశారు. అనంతరం సీళ్లు వేయించారు. సిసి కెమేరాలను పరిశీలించారు. అక్కడి భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. అప్రమత్తంగా ఉండాలని అధికారులను, పోలీసు సిబ్బందిని ఆదేశించారు. డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, ఇన్‌ఛార్జ్ ఆర్‌డిఓ టి.సవరమ్మ, నెల్లిమర్ల తాహసీల్దార్ శ్రీకాంత్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటిండెంట్ భాస్కరరావు, ఇతర సిబ్బందితోపాటు రాజకీయ పార్టీల ప్రతినిధులు సోములు, సిహెచ్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

విశాలాంధ్ర - రాజాం: రాజాం మున్సిపాలిటీ పరిధిలో బొబ్బిలి రోడ్డులో మాదిగ వీధిలో ప్రమాదకరంగా విద్యుత్ ఇనుప స్తంభం ఉందని దానివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం కారణంగా విద్యుత్ స్తంభం తడిగా మారినప్పుడు విద్యుదాఘాతం సంభవించే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేకసార్లు అధికారులకు తెలియజేసినా కనీసం పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోయారు. తక్షణం ఐరన్ స్తంభం తొలగించి ఆ స్థానంలో సిమెంట్ స్తంభం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

అంగన్వాడి సెంటర్‌లో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర - మెంటాడ: విశాలాంధ్ర కుంటిన వలస గ్రామంలో గల అంగన్వాడి సెంటర్ -2లో పిల్లలకు పెను ప్రమాదం తప్పింది. ఎప్పటినుండో పాత బిల్డింగ్‌లో నిర్వహిస్తున్న అంగన్వాడి సెంటర్‌ను మార్చాలని ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ఈ మధ్యకాలంలో కురుస్తున్న వర్షాల కారణంగా బిల్డింగ్ బాగా తడిసి స్లాబ్ పెచ్చులు పడ్డాయి. ఆ స్థలంలో పిల్లలు కానీ టీచరు గాని లేకపోవడంతో ప్రమాదమే తప్పిందని చెప్పొచ్చు. విషయం తెలుసుకున్న పిఓ రాజేశ్వరి, సూపర్వైజర్ హైమా హుటా హుటిన అంగన్వాడి సెంటర్ కు చేరుకున్నారు. ఎవరికి ఏమి కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా పీవో రాజేశ్వరి వెంటనే సెంటర్ మార్చాలని పిల్లలకు మంచిగా ఉండేదిగా ఏర్పాటు చేయాలని సంబంధిత అంగన్వాడి కార్యకర్తకు, సూపర్వైజర్‌ను ఆదేశించారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ పి.రమేష్ నాయుడు సెంటర్‌కి వచ్చి అధికారులను కలిసి అంగన్వాడి సెంటర్ మరో బిల్డింగ్‌లోకి మార్చడానికి సహకరిస్తానన్నారు.

చిత్త శుద్ధితో పని చేయండి: కలెక్టర్

జిల్లా కలెక్టర్‌గా ఏడాది పూర్తి అభినందనలు తెలిపిన జిల్లా అధికారులు, రెవిన్యూ సంఘం సభ్యులు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: అధికారులంతా చిత్త శుద్ధితో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ అధికారులకు సూచించారు. జూన్ 25తో జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకొని ఏడాది పూర్తయిన సందర్భంగా సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్ జిల్లా అధికారులు, రెవెన్యూ సంఘం సభ్యులు, పలువురు పాత్రికేయులు కలెక్టర్‌ను కలిసి అభినందించారు. ఈ సందర్భంగా డి.ఆర్.ఒ అధ్వర్యంలో జిల్లా రెవిన్యూ అసోసియేషన్ వారు, జిల్లా అధికారులు కలెక్టర్‌ను కలిసి కేక్ కట్ చేసి దుశ్శాలువా కప్పి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా అధికారులు ఏడాదిలో కలెక్టర్‌తో వారి అనుభవాలను పంచుకున్నారు. అధికారులతో స్నేహపూర్వకంగా వ్యవహరించే వారని, ఏ ఆదేశాలైనా స్పష్టంగా ఇచ్చారని, ఫోన్ చేసి సమస్య చెప్పినా వెంటనే స్పందించే వారని, ఎటువంటి సమస్య ఎదురైనా కలెక్టర్ ధైర్యం చెప్తూ సరైన పరిష్కారాన్ని చూపించేవారని, అందరికీ మార్గదర్శకులుగా నడిపించి విజయం సాధించారని పలువురు అధికారులు కలెక్టర్‌ను కొనియాడారు. ఏది సాధ్యమో అదే చెప్పేవారని, అన్ని శాఖల మధ్య చక్కటి సమన్వయాన్ని కలిగించి మంచి వాతావరణంలో పని చేయడానికి తోడ్పడ్డారని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇచ్చిన పనిని పూర్తి చేయడమే ప్రభుత్వ ఉద్యోగిగా మన కర్తవ్యమని, అందరూ కష్టపడి పనిచేశారని, ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఒ శ్రీనివాస మూర్తి, అదనపు ఎస్.పి సౌమ్యలత, ఆర్.డి.ఓ సవరమ్మ, డి.పి.ఎం. రాజేశ్వరి, సి.పి.ఓ బాలాజీ, డి.ఆర్.డి.ఏ పి.డి కళ్యాణ చక్రవర్తి, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జునరావు, ఈ.డి ఎస్.సి కార్పొరేషన్ వెంకటేశ్వరరావు, ఉద్యాన శాఖ అధికారి చంద్ర శేఖర్, ఉప రవాణా కమిషనర్ మణి కుమార్, జిల్లా అటవీ అధికారి కొండలరావు, జిల్లా ఫైర్ అధికారి రాం ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి తారక రామారావు, ఆర్.డబ్ల్యు. ఎస్.ఈ కవిత, పశు సంవర్ధక శాఖ జే.డి డా. రమణ, మున్సిపల్ కమీషనర్ నల్లనయ్య, విద్యుత్ శాఖ ఎస్.ఈ లక్ష్మణ రావు, డి.ఎస్.ఓ మధుసూధన రావు , ఐ.సి.డి.ఎస్ పి.డి విమల కుమారి, మెప్మా పి.డి. చిట్టి రాజు, మార్క్ఫెడ్ డి.ఎం వెంకటేశ్వర రావు, రెవిన్యూ సంఘం అధ్యక్షులు తాడ్డి గోవింద తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో లారీ క్లీనర్ ఆత్మహత్య

విశాలాంధ్ర - రామభద్రపురం: కుటుంబ కలహాలతో ఒక లారీ క్లీనర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని స్థానిక ఎస్సై వెలమల ప్రసాదు తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆత్మహత్యకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. సాలూరు మండలం జిగిరాము గ్రామం గ్రామానికి చెందిన నులక ప్రశాంత్ కుమార్ (26) లారీ క్లీనర్‌గా సాలూరులో ఒక లారీ యజమాని వద్ద పని చేస్తున్నాడు. భార్య భర్తల మధ్య మన స్పర్ధలు వచ్చి విడాకులు తీసుకోగా వీరి దాం పత్య జీవితంలో పాప బాబు జన్మించాడు. ప్రశాంత్ కుమార్ విడాకులు తీసుకున్న తర్వాత తల్లిదండ్రుల వద్ద పాపతో కలిసి నివాసం ఉంటున్నాడు. అయితే ప్రశాంత్‌కుమార్ మద్యా నికి అలవాటు పడగా మరో అమ్మాయితో ప్రేమ వ్యవహారం కూడా ఉంది. ఈ క్రమంలోనే ప్రశాంత్ కుమార్ ఈనెల జూన్ 5న బయటకు వెళ్లా డని అప్పటి నుంచి ఇంటికి రాకపోవడంతో సాలూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈనెల 24 సాయంత్రం రామభద్రపురం మండలం కొట్టక్కి ఒట్టి గెడ్డ వంతెనకు సమీపంలో ఒక పశువుల కాపరికి కుళ్ళిపోయిన మృతదేహం కనిపించింది. అతను ఈ విషయాన్ని గ్రామ విఆర్ఓ మహేష్‌కి తెలిపారు. మహేష్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఈ విషయంపై సమాచారం ఇచ్చారు. బుధవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నారా యణరావు, ఎస్సై వెలమల ప్రసాదు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడి జేబులో ఉన్న సెల్‌ఫోన్ ఆధారంగా బంధువు లకు సమాచారం అందజేశారు. శవపంచ నామా అనంతరం మృతదేహాన్ని పూడ్చిపెట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పర్యాటక శాఖలో హోటల్ మేనేజ్‌మెంటు కోర్సులు

విశాలాంధ్ర - విజయనగరం కంటోన్మెంట్: భారత, రాష్ట్ర పర్యాటక శాఖలు సంయుక్తంగా నడుపుతున్న స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంటు క్యాటరింగ్ టెక్నాలజీ, అప్లైడ్ న్యూట్రిషియన్ కోర్సులపై తిరుపతి కేంద్రంలో శిక్షణ ఇవ్వనున్నట్లు పర్యాటక శాఖ అధికారి కుమారస్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ మూడేళ్ల డిగ్రీ కోర్సుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, నాలుగు నెలల పాటు ఫైవ్ స్టార్ హోటల్లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇతర వివరాల కోసం 9701 343846, 9100558006, 970044 0604కు సంప్రదించాలని పేర్కొన్నారు.

అర్జీదారులు దళారీలను నమ్మి మోసపోవద్దు: తహశీల్దార్

విశాలాంధ్ర - బొబ్బిలి: రెవెన్యూ సమస్య లపై ప్రజలు దళారీలను నమ్మి మోసపోవద్దని సమస్యలను స్వయంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్‌ను సంప్రదించి సమస్యలను తెలియజేయాలని తహశీల్దార్ ఎం.శ్రీను తెలియజేశారు. తహశీల్దార్ కార్యా లయంలో బుధవారం గ్రామ రెవెన్యూ అధికా రులతో రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తన దృష్టికి వచ్చిన రెవెన్యూ సమస్యలపైన సిబ్బందితో అనేక గిరిజన గ్రామాలు సంద ర్శించి గిరిజన సమస్యలు రెవెన్యూ సమస్య లపై దర్యాప్తు చేపట్టి తన పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కారం చేసి తన పరిధిలో లేని సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో కొంత మంది దళారీలు రెవిన్యూ సిబ్బంది పేరు చెప్పి అక్రమ వసూళ్లకు పాల్పడు తున్న ట్లు ఆరోపణలు వస్తున్నాయని అటువంటి వ్యక్తుల పైన సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యాలయంలో అవినీతి రహిత సేవలందిస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విత్తనాల కొరత లేకుండా చర్యలు

విశాలాంధ్ర - గుర్ల: ఖరీఫ్ సీజన్లో రైతులకు విత్తనాల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు అన్నారు. మండలంలో పాలవలస సచివాలయం వద్ద వ్యవసాయ శాఖ అధికారి నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ వల్లూరు రాముతో కలిసి రైతులకు బుధవారం విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రకాల విత్తనాలు సిద్ధం చేసి రైతులకు అందించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బూర్లె శ్రీనివాసరావు, కూటమి నాయకులు గేదల అప్పలనాయుడు, పొట్నూరు నారాయణరావు, వల్లూరు భాష వ్యవసాయ అధికారి సంగమేష్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల విద్యార్థుల విజయం

విశాలాంధ్ర - భోగాపురం : స్థానిక ఆదర్శ పాఠశాల నుండి తొమ్మిది మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించారు. రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ ట్రిపుల్ ఐటీలలో విద్యార్థిని విద్యార్థులు సీట్లు సాధించారని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పార్వతి తెలిపారు. విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ సాధించాలనే లక్ష్యంతో విద్యార్థులకు బోధన జరిగిందని,అలాగే విద్యార్థిని విద్యార్థులు కృషితో ఈ విజయం సాధ్యమైందని ఆమె తెలిపారు. ట్రిపుల్ ఐటీలలో సీట్లు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ప్రిన్సిపాల్ పార్వతి, పాఠశాల సిబ్బంది అభినందించారు.

మంత్రి అచ్చెన్నాయుడును కలిసిన గొంప కృష్ణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట రూరల్: రాష్ట్రంలోని అన్ని జిల్లా డెయిరీ సహకార సంఘాల చైర్మన్లు మంగళవారం వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుని కలిశారు. డెయిరీ రంగ అభివృద్ధి, పాల ఉత్పత్తిదారుల సంక్షేమం, సహకార సంఘాల సమస్యలపై విస్తృత చర్చ జరిపారు. ఈ సమావేశంలో ఉమ్మడి విజయనగరం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప క్రిష్ణ ప్రత్యేకంగా పాల్గొన్నారు. మంత్రి అచ్చన్న మాట్లాడుతూ డెయిరీ సహకార సంఘాల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు.

ట్రిపుల్ ఐటీకి మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - డెంకాడ: మండలంలోని అక్కివరం ఆదర్శ పాఠశాలలో 2024 -25 సంవత్సరంలో పదవ తరగతిలో అధిక మార్కులు సాధించిన నలుగురు విద్యార్థిని విద్యార్థులకు ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ సంధ్య ఒక ప్రకటనలో తెలిపారు. పతివాడ హిమవర్ష పదవ తరగతిలో 580 మార్కులు సాధించినందుకు నూజివీడు ట్రిపుల్ ఐటీలో సీటు వచ్చిందని, కసింకోట రాఘవేంద్రకు 10వ తరగతిలో 582 మార్కులు సాధించినందుకు నూజివీడు ట్రిపుల్ ఐటీలో సీటు వచ్చిందని, రొంగలి లాస్య శ్రీ కి 578 మార్కులకు గాను శ్రీకాకుళంలో సీటు వచ్చిందని, అలాగే తొర్రోత్తు అంజలి 572 మార్కులకు గాను ఒంగోలు ఐటీ వచ్చిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులు వీరిని అభినందించారు.

నట్టల నివారణ మందుల పంపిణీ

విశాలాంధ్ర - గంట్యాడ: ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో ప్రస్తుతం వర్షాలు పడటం వలన కొత్తనీరు కొత్త పచ్చిక కారణంగా జంతువులలో నటల వ్యాప్తి వ్యాపిస్తాయని అప్రమత్తంగా ఉండాలని ప్రాంతీయ సహాయ సంచాలకులు రెడ్డికృష్ణ అన్నారు. మండల వ్యాప్తంగా 26వ తేదీ నుండి వచ్చే నెల 10వ తేదీ వరకు ఉచితంగా మందుల పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. గొర్రెల పెంపకందారులు నట్టల నివారణ మందులు వేయడం ద్వారా జంతువులు శారీరక బరువును కోల్పోకుండా అధిక బరువు కలిగి ఉంటాయని లాభదాయకంగా ఉంటుందన్నారు.

జీతాలు ఆలస్యం కాకుండా చూడాలి: ఎస్టీయూ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జూన్ నెల జీతాలు ఆలస్యం లేకుండా చూడాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు కే జోగారావు జిల్లా ప్రధాన కార్యదర్శి చిప్పాడ సూరిబాబు జిల్లా ట్రెజరీ అధికారి కె నాగమహేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఉపాధ్యాయులకు సంబంధించి అన్ని కేడర్లలో ప్రమోషన్స్, బదిలీలు జరిగాయని వీటికి సంబంధించి క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం జూన్ నెల జీతాలు ఆలస్యం లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర - చీపురుపల్లి: చీపురుపల్లి ఎస్.వి.ఆర డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వాసవి క్లబ్ వనిత విమెన్ ఎంపైర్ ప్రెసిడెంట్ వజ్రపు సంతోషి ఆధ్వర్యంలో సుమారు 100 మందికి నోటు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి అమర శ్యాం కళాశాల ఏవో రామనాయుడు, కళాశాల సిబ్బంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల నిర్వహణపై ఎంఈఓ పరిశీలన

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని బక్కు నాయుడుపేటలో గల మండల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలను మండల విద్యాశాఖాధికారి - 2 పి.బాల భాస్కరరావు సందర్శించి పాఠశాల నిర్వహణ పనితీరుపై పరిశీలించారు. అలాగే పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, 10వ తరగతి విద్యార్థుల ప్రతిభను పరిశీలించి పలు సూచనలు సలహాలు అందించారు. అనంతరం భోజనశాలకు సంబంధించి సరుకులు నిల్వపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ కిరణ్మయి, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్న డీలర్లపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - బాడంగి: అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్న డీలర్లు పై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ శాఖ అధికారికి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ బాడంగి మండల కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ మండలంలో చాలా ఎరువులు షాపులు రైతులు దగ్గర నుండి అక్రమంగా అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఎరువులు షాపుల దగ్గరికి వెళ్లి ఎరువులు కొనేటప్పుడు ఎరువులు షాప్‌లో యాజమాన్యం ప్రభుత్వం నిర్ణయించిన ధరలు కంటే అధికంగా వసూలు చేసి రైతులని మోసం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఇటువంటి షాపులు యాజమాన్యంపైన క్రిమినల్ కేసులు పెట్టి షాపులను వెంటనే సీజ్ చేయాలని ఆయన కోరారు, లేని యెడల ఆందోళన చేస్తామని ఆయన అన్నారు.

వరిలో విత్తన శుద్ధి చేసి విత్తనాలను నాటాలి

విశాలాంధ్ర - వంగర: ఖరీఫ్‌లో వరిలో విత్తనశుద్ధి చేసి విత్తనాలను నాటాలని మండల వ్యవసాయ అధికారి కన్న బాబు అన్నారు. మండలంలో కొండచాకరాపల్లి, కొప్పర గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఖరీఫ్‌కు సంబంధించి వరి వెదజల్లడం, నారుమడి కోసం విత్తనాలను సుడోమోనస్ లేదా ట్రైకోడెర్మాతో విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలని రైతులకు సూచించారు. తద్వారా నేల ద్వారా, విత్తనం ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టవచ్చునని రైతులకు వివరించారు. ముఖ్యంగా వరిలో అగ్గి తెగులు, పొడ తెగులు, కాండం కుళ్ళు తెగులు రాకుండా నివారించుకోవచ్చునని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో కన్న బాబుబు, రైతులు, వ్యవసాయ సిబ్బంది శివ, శాలిని, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యం

నాగార్జునకు సూచించిన ముఖ్యమంత్రి

విశాలాంధ్ర - చీపురుపల్లి: రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జునకు సూచించారు. అమరావతి కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున కలిశారు. ఈ సందర్భంగా డిసిసిబి పరిధిలో రైతులకు అవసరమైన సేవలను త్వరితగతిన అందజేయాలని, అదేవిధంగా బకాయిలను కూడా వసూలు చేయాలని ఆయన సూచించారు. రైతులకు అవసరమైన సేవలకు అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా నాగార్జున రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించారు. అదే విధంగా బ్యాంకు ఖాతాదారులకు అందుబాటులో సేవలను అందజేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ అవార్డు సాధించాలి

కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర - విజయనగరం రూరల్: గ్రామీణ స్థాయిలో పరిశుభ్రతకు అందించనున్న స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్- 2025 అవార్డుకు ప్రతి మండలం నుండి రెండు గ్రామ పంచాయతీలు పోటీపడే విధంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధికారులను ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2025కు గ్రామపంచాయతీలను ఎంపిక చేయుటకు గాను ర్యాంకింగ్ అందజేయుటకు కేంద్ర బృందం వస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో వెబెక్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 37 పంచాయతీలను మోడల్‌పంచాయతీలుగా తీర్చిదిద్దడం జరిగిందని, ఆ గ్రామాల్లో పారిశుద్యం, ప్లాస్టిక్ మేనేజ్మెంట్, ఓడిఎఫ్, వేస్ట్ మేనేజ్మెంట్ తదితర అంశాలు సంబంధించిన పనితీరును పరిశీలించి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2025 ర్యాంకింగ్ యిచ్చుటకు జిల్లాలో కేంద్ర బృందం పర్యటించనునట్లు తెలిపారు. బృందం పర్యటనకు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయాలని, అధికారులు సిబ్బంది సమన్వయం చేసుకొని పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జున రావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్.ఇ. కవిత, మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డిడబ్ల్యుఎస్‌సి సిబ్బంది సుధాకర్, శ్రీలక్ష్మి, సంధ్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెరుమాలిలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - తెర్లాం: మండలంలో వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పెరిమాలిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు, ప్రస్తుతం ఆశించే చీడపీడలు, పిచికారి చేయవలసిన పురుగుల మందులను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బొత్స శ్రీనివాసరావు, సర్పంచ్ ప్రతినిధి సాగిరాజు అప్పలనరిసింహ రాజు పాల్గొన్నారు.

జిల్లా పంచాయతీ అధికారి ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - భోగాపురం : జిల్లా పంచాయతీ అధికారి డి. మల్లికార్జున రావు భోగాపురం పంచాయతీ మధుర గ్రామమైన కొల్లిపేట లో ఆకస్మిక తనిఖీలు చేసారు. కొల్లిపేటలో పారిశుధ్యాన్ని పరిశీలించారు. పల్లెలో ప్రతి ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్తను వేరుచేసి చెత్త నుండి సంపద కేంద్రానికి తరలించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ గాయత్రీ, పంచాయతీ కార్యదర్శి ఆర్. జయమ్మ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

కొత్తవలస కేజీబీవీ పాఠశాలలో అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర - కొత్తవలస: కొత్తవలస మండలంలోని అద్దురివానిపాలెం వద్ద నున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం తెల్లవారుజామున 3గంటల సమయంలో అగ్నిప్రమాదం సంభవించిందని ఎస్.ఓ విజయకుమారి తెలిపారు. ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ కారణంగా చోటు చేసుకున్న ఈ ప్రమాదంలో విశాఖపట్నం రోటరీ క్లబ్ వారి సౌజన్యంతో హాస్టల్‌లోని విద్యార్థులకు ఇటీవల వితరణగా అందజేసిన సుమారు 280 పరుపులు అగ్నికి ఆహుతయ్యాయి. సిబ్బంది సమాచారంతో కొత్తవలస, ఎస్.కోట ఫైర్ సిబ్బంది హుటాహుటీన ఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి అదుపుచేశారు. ప్రమాద ఘటన తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు కాస్త అలజడికి గురయ్యి పాఠశాలకు హడావిడిగా చేరుకున్నారు. అదృష్టవశాత్తూ విద్యార్థులకు ఏ ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం గూర్చి తెలుసుకున్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మండలంలోని పలువురు టీడీపీ నాయకులతో కలిసి పాఠశాలను సందర్శించారు.

వీడియో జర్నలిస్ట్ రాజశేఖర్ మృతి తీరని లోటు

రాజశేఖర్ సేవలు గుర్తుచేసుకుని తోటి జర్నలిస్టులు భావోద్వేగం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: చిన్న వయసులోనే వీడియో జర్నలిస్ట్ రాజశేఖర్ మృతి వారి కుటుంబానికి కాకుండా విజయనగరం మీడియా రంగానికి కూడా తీరనిలోటు అని విజయనగరం జర్నలిస్టులు విచారం వ్యక్తం చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన రాజశేఖర్ సంతాప సభలో పాల్గొన్న పౌర సంబంధాల శాఖ అధికారులు, సీనియర్ పాత్రికేయులు, వీడియో జర్నలిస్టులు, ఇతరులు రాజశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పులువురు సీనియర్ పాత్రికేయులు, వీడియో జర్నలిస్ట్‌లు మాట్లాడుతూ 22 సంవత్సరాలు పైబడి రాజశేఖర్ మీడియా రంగంలో విశేషమైన సేవలు అందించారని కొనియాడారు. రాజశేఖర్ కుటుంబానికి విజయనగరం మీడియా అంతా అండగా ఉంటుందని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పౌర సంబంధాలు శాఖ జిల్లా అధికారి మల్లేశ్వరరావు, సీనియర్ పాత్రికే యులు బి.శ్రీనివాసరావు, ఎన్.ఎం.ఎల్. నాయుడు, లక్ష్మణ్, శేఖర్, రమేష్ నాయుడు, మల్లిబాబు, వెంకట్, శ్రీధర్, గోపాల్, నాగేంద్ర ప్రసాద్, మధు, శివ, బాబా, పాత్రో, బి.ఎస్.ఆర్.,రాజేష్, హేమంత్ కుమార్, సంతోష్, విజయలక్ష్మి, వీడియో జర్నలిస్టు కాళ్ళ శ్రీనివాస్, జడేజా, అనిల్, దాలిరాజు, కిరణ్, కిషోర్ కుమార్, కిషోర్, మధు రెడ్డి, సురేష్, రవి, నీలు కుమార్, శ్రీనివాస్, ఉమా, సుదీర్, కరీం, త్రినాధ్, హరీష్, కంది శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

వార్డుల్లో పారిశుద్ధ్య పనులు పరిశీలించిన నగర కమిషనర్ నల్లనయ్య

విశాలాంధ్ర -విజయనగరం : క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా బుధవారం విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య కంటోన్మెంట్, అంబేద్కర్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య విధానాన్ని పరిశీలించారు. అవసరమైన సూచనలను ప్రజారోగ్య సిబ్బందికి అందించారు. నిర్ణీత సమయానికి సిబ్బంది విధులకు హాజరవుతున్నారా లేదా అన్న విషయమై కార్యదర్శులు పరిశీలిస్తున్నారో లేదో గమనించారు. అనంతరం 49వ నెంబరు సచి వాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డు లను పరిశీలించారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుతున్నారా లేదా అన్నది గమనించారు. ప్రతి పౌర సేవలను నిర్ణీత కాల వ్యవధిలోనే అందజేయాలని సూచించారు. విధులు పట్ల ని ర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రణాళిక కార్య దర్శికి శ్రీముఖాలు

జారీ చేశారు. అనంతరం అన్న క్యాం టీన్‌ను పరిశీలించారు. ఆహార పదార్థాలు వేడిగా ఉన్నాయా లేదా అన్నది ప్రజలను అడిగి తెలుసు కున్నారు.

కంట్రోల్ లేని మైనర్ల డ్రైవింగ్-ముంచుకొస్తున్న ప్రమాదాలు

విశాలాంధ్ర.రాజాం: రాజాం పట్టణ పరిసర ప్రాంతాలలో ఇటీవల కాలంలో మైనర్ల డ్రైవింగ్ విపరీతంగా పెరిగింది. ఉదయం, సాయంత్రం కాలేజీలకు, స్కూళ్లకు వెళ్లే సమయంలో అయితే నూటికి 25% మైనర్లే డబల్ రైడింగ్, త్రిబుల్ రైడింగ్ చేస్తూ అతివేగంగా వెళుతూ ఉంటారు. అలాంటి సమయంలో ఇతరులు భయభ్రాం తులకు గురవుతున్నారు. మైనర్ల డ్రైవింగ్ పై గట్టిగా తగుచర్యలు తీసుకోకపోతే ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉంటుందని పలువురు వాపోతున్నారు. ఫైనులు వేయడమే కాకుండా మైనర్ల, వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ చేస్తే తప్ప ఈ మైనర్ డ్రైవింగ్ కంట్రోల్ కాదని పలువురు వాపోతున్నారు.అధికారులు స్పందించి మైనర్లు డ్రైవింగ్ పై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

జిందాల్ నిర్వాసితులకు న్యాయం చేయాలి : కలెక్టర్‌ను భీశెట్టి వినతి

విశాలాంధ్ర – విజయనగరం రూరల్ : విజయనగరం జిల్లా శృంగవరపుకోట మండల పరిధి లోని కిల్తంపాలెం,చీడిపాలెం,పెదఖండేపల్లి, మూల బొడ్డవర లోని 1.4 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం తో జిందాల్ అల్యూమినా కర్మాగారం ఏర్పాటు చేస్తామని 2008లో ప్రభుత్వం జిందాల్ కర్మాగారం కోసం 1048.65 సెంట్ల భూ సేకరణ చేసిందని ఈ భూ సేకరణలో జరిగిన అవకతవకలపై,పెండింగ్ ప్యాకేజీలపై, కొంత మంది రైతులకు జరిగిన అన్యాయం పై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి రైతులకు న్యాయం చెయ్యాలని జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబెడ్కర్‌ని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి,ఎస్.కోట.నియోజకవర్గ అధ్యక్షుడు కాంద్రేగుల ప్రసాద్ కోరారు. బుధవారం కలెక్టర్ తో సమావేశమై జిందాల్ నిర్వాసితులకు జరుగుతున్న,జరిగిన అన్యాయాన్ని ఆధారాలతో కలెక్టర్ కి అందచేశారు ఈ సందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వం జిందాల్ భూముల్లో కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేస్తే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని కొత్త పరిశ్రమలు జిల్లాకి అవసరమని,ఈ లోగా రైతుల సమస్యలు పరిష్కరించాలని జిందాల్ భూములను ఆనుకొని ఉన్న బందవలస గ్రామంలో ని ప్రజలని అన్యాయం గా బెదిరించి వెల్లగొడుతున్నారని వీరు తాటిపూడి డ్యామ్ నిర్వాసితులని వారికి తగిన నివాస స్థలం చూపకుండా రెవెన్యూ అధికారులు ఖాళీ చేయించడం అన్యాయమని ఈ అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళా మన్నారు,జిందాల్ నిర్వాసితులను కొంతమంది తమ స్వార్థం కోసం తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రభుత్వం నుండి స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని ఆయన కోరారు,జిల్లా కలెక్టర్ అంబేద్కర్ తన సర్వీసుని సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా భీశెట్టి కలెక్టర్ ని సత్కరించారు అనేక ప్రజా సమస్యలపై కలెక్టర్ అద్భుతంగా స్పందించి ప్రజలకు మేలు చేసారని ఆయన అన్నారు,

ఆర్ఈసీఎస్ ఎండీ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

జిల్లా సామాజిక ఉద్యమ వేదిక కన్వీనర్ గంటానా

విశాలాంధ్ర చీపురుపల్లి : చీపురుపల్లి ఆర్ఇసిఎస్ పరిధిలో అక్ర మాలకు పాల్పడి అధికారుల పరిశీలనలో తేటతెల్లమైన ఆర్ఇసేస్ ఎండిపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా సామాజిక ఉద్యమ వేదిక కన్వీనర్ గంటానా అప్పారావు డిమాండ్ చేశారు. బుధవారం నాడు చీపురుపల్లిలో ఆయన మాట్లాడుతూ రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలను నియమించి కోట్లాది రూపాయల అక్రమాలకు పాల్పడిన ఆర్ఈసెస్ ఎండిపైన క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చీపురుపల్లి ఆర్ఇసిఎస్ లో జరుగుతున్న అక్రమాల పైన దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. చీపురువల్లి ఆర్ఇసిఎస్ పరిధిలో నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగ నియమకాలు జరిపిన ఉన్నత అధికారులందరినీ విచారించి నివేదిక అనంతరం చర్యలు చేపట్టాలన్నారు..

పరిసరాల పరిశుభ్రత ప్రధాన లక్ష్యం

విశాలాంధ్ర, చీపురుపల్లి : పరిసరాల పరిశుభ్రత ప్రధాన లక్ష్యమని చీపురుపల్లి మేజర్ పంచాయతీ స్పష్టం చేశారు.. ఈ సందర్భంగా చీపురుపల్లి పట్టణ పరిధిలోని రామాంజనేయ కాలనీ అంబేద్కర్ కాలనీ సమీపంలో గల ప్రధాన కాలువలను శుభ్రం చేశారు.. పేరుకుపోయిన చెత్త నిలువుర కారణంగా రోగాలు సంభవించే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరు తమ తమ ఇళ్లల్లో ఉన్న చెత్తాచెదారాలను రోడ్ల పైన వేయకుండా నిలువ చేయాలని ఈ సందర్భంగా పంచాయతీ అధికారులు కోరారు. పంచాయతీ పరిధిలో ప్రత్యేక హోదా ఇళ్ల వద్ద ఉన్న చెత్త చదారాలను తరలించడం జరుగుతుందని వారు వివరించారు.. ప్రత్యేకించి అంబేద్కర్ కాలనీ పరిధిలోగల చెత్త నిలవలను పంచాయతీ అధికారులు ఈ సందర్భంగా తొలగించారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు విద్యార్థులతో అవగాహన సదస్సు

విశాలాంధ్ర శృంగవరపుకోట రూరల్ మత్తు పదార్థాలు మరియు మాదకద్రవ్యాల వినియోగం వలన యువతలో పెరుగుతున్న సమస్యలను నిర్మూలించే లక్ష్యంతో, మాదకద్రవ్యాలు వద్దు ఆరోగ్యమే ముద్దు అనే అంశంపై ఎస్.కోట మండలం, ధర్మవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం శృంగవంపుకోట జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రధాన న్యాయమూర్తి బి కనక లక్ష్మీ , మరియు , ప్రొహిబిషన్ %ఁ% ఎక్సైజ్ స్టేషన్, ఎస్. కోట సర్కిల్ ఇనిస్పెక్టర్ సిహెచ్ రాజేష్ ఆధ్వర్యంలో జరిగింది. సబ్ ఇన్స్పెక్టర్ దస్తగిరి మాట్లాడుతూ మాద కద్రవ్యాల హానికర ప్రభావాలు, వాటి వినియోగం వలన వ్యక్తిగత, కుటుంబ, సామాజిక మరియు జాతీయ స్థాయిలో కలిగే నష్టాల గురించి విద్యార్థులకు వివరించారు. మత్తు పదార్థాల బానిసత్వం యువతను ఎలా అధోగతికి తీసుకువెళుతుందో, అక్రమ రవాణా మరియు వాటి దుష్ప్రభావాలు గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు ఈ దురలవాటులకు లొంగకుండా, ఆరోగ్యకరమైన జీవిత శైలిని అనుసరిం చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ మరియు న్యాయ శాఖ అధికారులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

పర్సు పోగొట్టుకున్న వ్యక్తికి పర్సు అందజేత

విశాలాంధ్ర. రాజాం. చీపురుపల్లి నుండి రాజాం వస్తున్న ఆర్టీసీ బస్సులో 4700 రూపాయలు నగదు ఏటీఎం కార్డ్స్ తో గుర్తుతెలియని వ్యక్తి పర్సు బస్సులోనే పోగొట్టుకున్నాడు. ఎవరిదో పరిశు దొరికిందని కండక్టర్ డ్రైవరకు తెలవడంతో వెంటనే ఆర్టీసీ కాంప్లెక్స్ కంట్రోల్ సుకుమార్ కు అందజేయడం జరిగింది. కాసేపటి తర్వాత పర్సు పోగొట్టుకున్న ఎస్.విశ్వనాథం అనే వ్యక్తి కంట్రోల్ సుకుమార్ సంప్రదించగా ఆ వ్యక్తి యొక్క వివరాలు సరిచూసుకొని సుకుమార్ మరియు సురేష్ కుమార్ చేతులు మీదుగా విశ్వనాథం కి అందచేయడం జరిగింది.

పోలీసు సంక్షేమ పాఠశాలలో ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి చర్యలు

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర విజయనగరం టౌన్. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఎఆర్ పోలీసు లైన్స్ నడపబడుచున్న పోలీసు వెల్ఫేర్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాల్ని భర్తీ చేయ నున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐ.పి.ఎస్ తెలిపారు. ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు తమ విద్యార్హతలతోపాటు, ఖచ్చితంగా ఆంగ్లంలో విద్యా భోదన చేయగలిగిన సామర్థ్యం ఉం దాలన్నారు. ఉద్యోగ ఖాళీలు, విద్యా అర్హత **వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నవి.**

ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయ ఉద్యోగం – ఖాళీ – 1: ప్రీ ప్రైమరీ నుండి యు.కే.జి. విద్యార్థులకు ఆంగ్లంలో భోదించగల గాలి. డి.ఈడి. లేదా బి.ఈడి. విద్యార్హతతోపాటు కంప్యూటరు పరి జ్ఞానం కలిగి ఉండాలన్నారు. 2వ తరగతి కొరకు సింగిల్ మదర్

టీచర్ ఉద్యోగం – ఖాళీ – 1:
2వ తరగతి విద్యార్థులకు సింగిల్ మదర్ టీచరుగా పని చేయుటకు డి. ఈడి. లేదా బి.ఈడి. అర్హతలతోపాటుఆంగ్లంలో అన్ని సబ్జెక్టులను బోధించాలన్నారు 3 నుండి 5వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీషు **సబ్జెక్టును భోదించేందుకు ఉపాధ్యాయ ఉద్యోగం – ఖాళీ – 1:**
3 నుండి 5వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీషు సబ్జెక్టును భోదించేం దుకు డి.ఈడి. లేదా బి.ఈడి. విద్యార్హత కలిగి ఉండాలన్నారు. 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు గణితంను **భోదించేందుకు ఉపాధ్యాయ ఉద్యోగం ఖాళీ – 1:**
6 నుండి 10వ తరగతి విద్యార్థులకు గణితంను ఆంగ్లంలో భోదిం చగలిగి, బి.ఈడి. విద్యార్హత కలిగి ఉండాలన్నారు
కంప్యూటరు ఆపరే టరు ఉద్యోగం – ఖాళీ – 1:
కంప్యూటరు ఆపరేటరుగా పని చేయు టకు బి.ఎస్సీ లేదాబి. కాం లేదా ఇతర కంప్యూటరు పరిజ్ఞానం కలిగిన డిగ్రీ లేదా సర్టిఫికేట్ కోర్సులను అర్హతగా కలిగి ఉండాలన్నారు
తోటమాలి ఖాళీ – 1: పాఠశాలలో తోటమాలిగా పని చేయుటకు ఆసక్తి కలిగిన వ్యక్తులు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు పైన తెలిపిన ఉద్యోగాలను భర్తీ కొరకు ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు జూన్ 30 తేదిన ఉదయం 10గంటలకు విజయనగరం కంటోన్మెంట్ పోలీ సు క్వార్టర్సు సమీపం నందుగల పోలీసు వెల్ఫేర్ ఇంగ్లీషు మీడియం పాఠశాల నందు నిర్వహించే ఇంటర్వ్యూ మరియు డెమో క్లాసులకు నేరుగా హాజరుకావచ్చునన్నారు. మరిన్ని వివరాల కొరకు మరియు సందేహాల నివృత్తి కోసం స్కూల్ ఆఫీసు నంబర్లు -9441022874, 63058 83 484 లేదా రిజర్వ్ ఇన్స్పెక్టర్ – 91 21109485, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ -9121109484 గారిని సంప్రదించవచ్చునని జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిం దల్, ఐపిఎస్ తెలిపారు.

మెరుగైన సేవలు అందించాలి: నగర కమిషనర్ నల్లనయ్య

విశాలాంధ్ర -విజయనగరం : మెరుగైన పురసేవలు అందించి, సంపూర్ణ మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా కార్యదర్శులు మరింత కృషి చేయాలని విజయనగరం నగరపాలక సంస్థ కమి షనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఎమి నిటీస్ కార్య దర్శులతో నగరపాలక సంస్థ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందన్న ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయని,ఈ నేపథ్యంలో కార్యదర్శులు మరింత బాధ్యతతో ఉద యం, సాయంత్రం క్షేత్రస్థాయి పర్యటనలు చేసి వీధి దీపాల సమ స్యలు తలెత్తకుండా చూడాలన్నారు. అలాగే నీటి పంపిణీ విధానం మరింత మెరుగ్గా ఉండాలన్నారు. తాగునీరు వృధా కాకుండా చూడా లన్నారు. లీకేజీలను ఎప్పటికప్పుడు గమనిస్తూ మర మ్మత్తులు చేప ట్టే విధంగా చూడాలన్నారు. కుళాయిల ద్వారా వచ్చే నీరు వృధాగా పోకుండా టేప్ హెడ్స్ వేయించుకోమని ప్రజలకు తెలియ చెప్పాల న్నారు. ప్రతిరోజు నీటినాణ్యత పరీక్షలను జర పాలన్నారు. నగరం లో అనేక అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని ప్రతి పని వద్ద పరివేక్షణ ఉంచాలన్నారు. పనులు అంచనాలు వేయడంలో కూడా సమర్థత పెంచుకో వాలన్నారు. ఈ సమావేశంలో ఈఈ ప్రసాద్, డిఈ శ్రీనివాసరావు, ఏఈలు పాల్గొన్నారు.

కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

విఆర్ఏల సంఘం డిమాండ్
కలెక్టరేట్ వద్ద ధర్నా,రాస్తారోకో

విశాలాంధ్ర విజయనగరం టౌన్ గ్రామ రెవెన్యూ సహాయకులు సమస్యలు పరిష్కారం చేసి, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వి ఆర్ ఏ లు ధర్నా నిర్వహించి,రాస్తారోకో చేపట్టారు. ఈ ధర్నాను ఉద్దేశించి సి ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కె సురేష్, వి ఆర్ ఏ ల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బి.సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షులు కె.గురుమూర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన వి ఆర్ ఏ లు సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం కాలేదన్నారు. గ్రామ రెవెన్యూ సహాయకులకు 8 సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా జీతం పెరగలేదన్నారు. రాష్ట్రంలో మంత్రులు, ముఖ్యమంత్రులు మారుతున్నారు. కానీ, వి ఆర్ ఏ ల కష్టాలు, సమస్యలు తీర్చేవారు కనిపించడం లేదన్నారు. ప్రక్కన ఉన్న తెలంగాణ రాష్ట్రంలో వీఆర్ఎలకు పేస్కేలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకుంది.ఇక్కడ మన రాష్ట్రంలో కూడా వి అర్ ఎ లకు పే స్కేల్ అమలు చేయాలని మంత్రులు అధికారులు చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్న కనికరించడం లేదన్నారు. మార్చి నెలలో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో వి ఆర్ ఏ ల గురించి ప్రస్తావన లేదన్నారు. చదువుకున్న వీఆర్ఎ లు ఎప్పటికైనా విఆర్వో ప్రమో షన్ వస్తాయని ఆశగా ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం మాత్రం ప్రమోషన్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. నామినీలుగా పని చేస్తున్న వారిని వీఆర్ఎలుగా గుర్తించడం లేదు, ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న వీఆర్వోయెలకు వయోభారం పెరుగుతుంది.దళిత, గిరిజన మైనార్టీ బడుగు బలహీన వర్గాలకు చెందిన వీఆర్ఎల కుటుంబాలను ఆకలి బాధల నుండి అదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇవ్వాలనీ, ఏళ్ల తరబడి నామినీలుగా పనిచేస్తున్న వారిని విఆర్ఎలుగా నియమించాలనీ డిమాండ్ చేశారు.అటెండర్ మరియు నైట్ వాచ్మెన్ ప్రమోషన్ కోటాను 20 నుండి 70% పెంచాలనీ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వీఆర్ఎలకు కూడా వర్తింపజేయాలనీ డిమాండ్ చేశారు.అక్రమ నైట్ డ్యూటీలు రద్దు చేయాలనీ,భూ సర్వే చేసే సందర్భంలో టిఎ డిఎలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో వీఆర్ఏ సంఘం జిల్లా నాయకులు బద్రి, అప్పారావు,బి.చంద్రరావు, ఎస్ రామప్పడు,రాంబాబు, లక్ష్మణ,దాలయ్య,అప్పారావు,శివ,ఎర్నినాయుడు,నూరి,ఆదినారాయణ,సూరిబాబు,అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో సమగ్ర విపత్తు నిర్వహణ ప్రణాళికను రూపొందించాలి

విపత్తులలో మరణాలు, ఆస్తి నష్టాలూ తగ్గించాలి
విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ సంయుక్త సలహాదారు ప్రకాష్

విశాలాంధ్ర విజయనగరం జిల్లాలో ఎదురయ్యే విపత్తుల పై సన్నద్ధత విషయం లో ప్రతి శాఖ సమగ్ర ప్రణాళిక రూపొందించుకొని రాష్ట్ర విపత్తుల శాఖ కు పంపాలని విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ సంయుక్త సలహాదారు ఎన్. ప్రకాష్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విపత్తుల నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం తోనే విపత్తుల నుండి గట్టెక్కడం సాధ్యమన్నారు. ప్రకృతి వైపరీత్యాల పై రియల్ టైం హెచ్చరికల వ్యవస్థలో సచేత్ యాప్ కీలకమని తెలిపారు. ఈ యాప్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగించుకోవలన్నారు. ఏఐ , డ్రోన్ టెక్నాలజీ ల వినియోగం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆపద మిత్ర , ఇతర వాలంటీర్ల సేవలను విపత్తుల కాలం లో వినియోగించుకోవాలన్నారు. విపత్తుల సమయాల్లో మరణాలు, ఆస్తి నష్టాలూ తగ్గించాలని , పశువులను రక్షించాలని, పరిశుభ్రమైన తాగు నీటిని , ఆహారాన్ని అందించాలని తెలిపారు.
ఈ సమావేశం లో విపత్తుల శాఖ కార్యదర్శి అభిషేక్ బిస్వాస్ , సీనియర్ కన్సల్టెంట్ అభినవ్ వాలియ , డి.ఆర్.ఒ శ్రీనివాస మూర్తి, అదనపు ఎస్.పి సౌమ్య లత , ఆర్.డి.ఓ సవరమ్మ, , డి.పి.ఎం. రాజేశ్వరి, సి.పి.ఓ బాలాజీ, డి.ఆర్.డి.ఏ పి.డి కళ్యాణ చక్రవర్తి, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ సత్యనారాయణ, జిల్లా పంచాయతి అధికారి మల్లిఖార్జున రావు ,ఈ.డి ఎస్.సి కార్పొరేషన్ వెంకటేశ్వర రావు, ఉద్యాన శాఖ అధికారి చంద్ర శేఖర్, ఉప రవాణా కమీషనర్ మణి కుమార్, జిల్లా అటవీ అధికారి కొండల రావు, జిల్లా ఫైర్ అధికారి రాం ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి తారక రామా రావు, ఆర్.డబ్ల్యు. ఎస్.ఈ కవిత, పశు సంవర్ధక శాఖ జే.డి డా. రమణ , మున్సిపల్ కమీషనర్ నల్లనయ్య, విద్యుత్ శాఖ ఎస్.ఈ లక్ష్మణ రావు, డి.ఎస్.ఓ మధుసూధన రావు , ఐ.సి.డి.ఎస్ పి.డి విమల కుమారి, మెప్మా పి.డి. చిట్టి రాజు, మార్క్ఫెడ్ డి.ఎం వెంకటేశ్వర రావు, రెవిన్యూ సంఘం అధ్యక్షులు తాడ్డి గోవింద తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలు వస్తేనే అభివృద్ధి

బిజెపి జామి మండల అధ్యక్షురాలు ఆదిలక్ష్మి.

విశాలాంధ్ర శృంగవరపుకోట రూరల్ బొడ్డవర ప్రాంతంలో జిందాల్ భూముల్లో ఏర్పాటు చేయనున్న ఎం ఎస్ ఎం ఈ పార్కులు రాబోతున్నాయని ఇవి రావడం వల్ల వేలాదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి కలుగుతుందని జామి బిజెపి మండల పార్టీ అధ్యక్షురాలు రాయవరపు ఆదిలక్ష్మి అన్నారు. బుధవారం ఎస్ కోట మండలం జిందాల్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. జిందాల్ నిర్వాసితులకు అన్యాయం జరిగిందని అయితే వాటిని ప్రభుత్వం దృష్టిలో పెట్టి పరిష్కరించుకొని పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలని కోరారు. ప్రతి ఒక్కరు అంగీకరిస్తేనే ప్రాంతం అభివృద్ధి చెందుతున్న విషయం గుర్తు ఎరగాలన్నారు. ఎవరికి నష్టం లేకుండా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

రైతు పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు : ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర – కొత్తవలస : ముఖ్యమంత్రి చంద్ర బాబు రైతుల పక్షపాతి అని, నిరంతరం సంక్షేమానికి కృషి చేస్తున్నారని, ఖరీఫ్ కాలంలో రైతులకు అవసరమైన విత్తనాలు రాయితీపై పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని అధికారులందరు కూడా అలసత్వం వహించకుండా రైతులందరికీ సక్రమంగా సకాలంలో అందేలా చూడాలని శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కొత్తవలస మండలం దెందేరు గ్రామంలో గల రైతు సేవా కేంద్రం నందు రైతులకు రాయితీపై వరి విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు వరి విత్తనాలు ఎటువంటి కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి కర్రి రామ్ ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని రైతు సేవ కేంద్రాల్లో కూ డా రాయితీ వరి విత్తనాలు ఇప్పటికే అందు బాటులో ఉన్నాయని, రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దెందేరు సర్పంచ్ విరోతు రమణ, మండల పార్టీ అధ్యక్షులు గొరపల్లి రాము, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల శ్రీను, వెలమ సాధికార కమిటీ మెంబర్ లాలం అర్జున్ రావు, విశాఖ పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వక కార్యదర్శి విరోతు శివాజీ, టిడిపి రాష్ట్ర అయ్యారక సాధికార కమిటీ కన్వీనర్ బంగారు రమేష్, విశాఖ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు లెంక శ్రీను, ఏఎంసి డైరెక్టర్ మలువలస శ్రీను, క్లస్టర్ ఇంచార్జ్ పొట్నూరు వెంకట రత్నాజీ, యూనిట్ ఇంచార్జ్ గొంప దుర్గా ఉమేష్, కోరుపోలు అప్పారావు, సచివాలయ సిబ్బంది, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర డెంకాద: మండలంలోని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బం టుపల్లి రఘు మండ గ్రామాల్లో మండల వ్యవసాయ అధికార టి.సంగీత ఆధ్వ ర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఈ ఖరీఫ్ సీజన్లో రైతులకు రైతు సేవ కేంద్రంలో విత్తనాలను మొలక కట్టగా 90 శాతం పైగా వచ్చాయని తెలిపారు వరి పంటపై పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు ఈకార్యక్రమంలో ప్రశాంతి విఏఏ అభిలాష్ రైతులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలి



విశాలాంధ్ర – బొబ్బిలి : రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్యాలయాల్లో ఇంజనీరింగ్ విభాగంలో కాంట్రాక్ట్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలని మున్సిపల్ కార్యాలయం వద్ద ఈనెల 22 నుండి ఈనెల 25 వరకు కార్మికులు రిలే నిరా హార దీక్ష శిబిరంలో నిరసన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని న్యాయం జరిగే వరకూ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని యూనియన్ నాయకులు తెంటు రవి, శ్రీను, నాగరాజు,రవి తదితరులు తెలిపారు.

మద్యం దుకాణాన్ని తరలించడానికి చర్యలు

ఎక్సైజ్ శాఖ సిఐ పామోటి చిన్నమనాయుడు

విశాలాంధ్ర -బొబ్బిలి : మున్సిపాలిటీ పరిధిలో మేదర బంద జంక్షన్ వద్ద గల వైన్స్ షాపు వద్ద వర్షాలు కారణంగా ముందు ఉన్న డూమ్ తాలూకా స్లాబ్ యొక్క పెచ్చులు ఊడిపోయి తృటిలో తప్పిన ప్రమాదం పై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి. చిన్నం నాయుడు , సబ్ ఇన్స్పెక్టర్ బి. రా ముడు , సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని కూలీలతో అక్కడ ఉన్న రబ్బిషన్ తొలగించి మద్యం దుకాణాన్ని మూసి వేయిం చారు. పై అధికారుల ఆదేశాల మేరకు ఎమ్మెల్యే బేబీ నాయన సూచన మేరకు మద్యం దుకాణాన్ని ఒకటి రెండు రోజుల్లో వేరే చోటికి తరలించడానికి చర్యలు చేపడుతున్నట్లు విలేకరులకు తెలిపారు.

ట్రాఫిక్, రహదారి భద్రతకు జిల్లాకు కొత్తగా మోటారు సైకిళ్ళు కేటాయింపు

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర విజయనగరం టౌన్ జిల్లాలో ట్రాఫిక్ రెగ్యులేషను, రహదారి భద్రత కోసం జిల్లాకు క్రొత్తగా 16 మోటారు సైకిళ్ళునురాష్ట్ర డిజిపి కార్యాలయంలోని పి.టి.ఓ. కేటాయించినట్లు, సదరు మోటారు సైకిళ్ళు జిల్లా కేంద్రానికి చేరుకున్నట్లు గాజిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో పార్కింగు చేసిన నూతన మోటారు సైకిళ్ళును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – రహదారి భద్రత, ట్రాఫిక్ రెగ్యులేషను విధులను సమర్థ వంతంగా నిర్వహిచేందుకు జిల్లాకు క్రొత్తగా 16 మోటారు సైకిళ్ళును రాష్ట్ర డిజిపి కార్యాలయం కేటాయించిందన్నారు. వీటిలో 15 టివిఎస్ అపాచీ మోటారు సైకిళ్ళు, ఒక రాయల్ ఎన్ఫీల్డ్ మోటారు సైకిలు కలవన్నారు. ఈ మోటారు సైకిళ్ళకు సైరన్, బ్లింకర్స్. పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం, క్రౌడు కంట్రోల్ చేసేందుకు అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించారన్నారు. ఈ మోటారు సైకిళ్ళును జిల్లాలో ట్రాఫిక్ అవాంతరాలుతరుచూ ఏర్పడు తున్న పోలీసు స్టేషన్లుకు, రహదారి ప్రమాదాలు తరుచూ జరుగుతున్న పోలీసు స్టేషన్లుకు కేటాయించనున్నామన్నారు. ఈ మోటారు సైకిళ్ళును సంబంధిత పోలీసు స్టేషను సిబ్బంది వినియోగించి, ట్రాఫిక్ అవాంతరాలుఏర్పడిన ప్రాంతాలకు, రహదారి ప్రమాదాలు జరిగిన సంఘటన స్థలాలకు శీఘ్రంగా చేరుకొని అవకాశం ఉంటుందన్నారు. ఫోర్ వీలర్స్ వెళ్ళలేని మారుమూల ప్రాంతాలకు కూడా ఈ మోటారు సైకిళ్ళును వినియోగించి, పోలీసు సిబ్బంది, అధికారులు చేరుకొనే అవకాశం ఉంటుందన్నారు. ప్రధాన రహదారులు, ట్రాఫిక్ హబ్లలో సత్వర చర్యలుచేపట్టడమే కాకుండా ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రత నియమా లపై ప్రజలకు అవగాహన కల్పించనున్నామన్నారు. ప్రజలు కూడా తమవంతు సహకారాన్ని పోలీసు శాఖకు అందించాలని, రహదారి భద్రత నియమాలను ప్రతీ ఒక్కరూ పాటించాలని, రహదారి ప్రమాదాల నియంత్రణలో ప్రజలంతా భాగస్వాములు కావాలనికోరారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే. చౌదరి, ఆర్ఎస్ఐ (ఎం.టి.ఓ) ఆర్.రమేష్కుమా ర్,ఆర్ఎస్ఐ (అడ్మిన్) ఎన్.గోపాలనాయుడు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పది మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర -బొబ్బిలి: మండలంలోని పక్కి గ్రామంలో అక్రమ మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని గ్రామస్తుల సమాచారం మేరకు ఎక్సైజ్ శాఖ సిఐ పామోటి చిన్నమనాయుడు పక్కి గ్రామం చేరుకొని దర్యాప్తు చేయగా గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని 10 మద్యం సీసాలతో అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ సిఐ పామోటి విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో అక్రమంగా మద్యం , మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు అమ్మకాలు చేస్తే అటువంటి వ్యక్తుల పైన చట్టపరమైన చర్యలు తప్పవని మత్తు పదార్థాలు రహిత సమాజానికి ప్రజలు ఎక్సైజ్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

విశాలాంధ్ర > విజయనగరం
పేజి : 3
గురువారం 26, జూన్ 2025

వన్ స్టాప్ సెంటర్ మహిళలకు ఒక వరం

విశాలాంధ్ర - బాడంగి: వన్ స్టాప్ సెంటర్ మహిళలకు విద్యార్థులకు ఒక అద్భుతమైన వరము వంటిదని సెంటర్ కేస్ వర్కర్ టి అనిత అన్నారు. స్థానిక కస్తూరిబాయ్ పాఠశాల కళాశాల ఆవరణలో బుధవారం విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సెంటర్ ద్వారా మహిళలకు అనేక సమస్యల పరిష్కారానికి. దోహదం పడుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబాయ్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామస్తులకు ఏదైనా జరిగితే బాధ్యత మాదే...

కోళ్ల ఫారం యజమాని సుధాకర్ రెడ్డి

విశాలాంధ్ర - మెంటాడ: బిరసాడ వలస గ్రామాన్ని ఆనుకుని ఉన్న కోళ్ల ఫారం తొలగించాలని గత 20 రోజుల నుండి చేస్తున్న రిలే నిరాహార దీక్ష పట్ల కోళ్ల ఫారం యజమాని సుధాకర్ రెడ్డి స్పందించారు. బుధవారం తమ కోళ్ల ఫారం ప్రాంగణంలో అత్యవసర ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో కోళ్ల ఫారం ఏర్పాటు చేసి నేటి కి 8 సంవత్సరాలు అవుతుందని ఎప్పుడూ రాని సమస్య ఇప్పుడు వచ్చిందని నేనంటే కిట్టనివారు వారు గిరిజన ప్రజలను రెచ్చగొట్టి ఆందోళన చేపడుతున్నారని వివరణ ఇచ్చారు. ఈ 8 సంవత్సరాల కాలంలో ఒక నెల క్రితం కోళ్ల ఫారం లోని కొన్ని మిషన్లు పాడవడం వలన, జాతీయ రహదారి రోడ్ల నిర్మాణములో భాగంగా మా కాంపౌండ్ లో నుండి పోవడం వలన చుట్టూ ఉన్న చెట్లను నరికి వేయడం వలన దుర్వాసన వచ్చిన మాట నిజమేనని ఆ సమస్యను త్వరితగతిన పరిష్కరించడం జరిగిందని ఇదే అవకాశం గా భావించిన కొంత మంది గిరిజన ప్రజలను రెచ్చగొట్టి కోళ్ల ఫారం ఉండకుండా పూర్తిగా తొలగించేలా వారితో ధర్నాలు దీక్షలు చేపట్టారని వారు చేస్తున్న అసత్య ప్రచారం నమ్మ తగినది కాదని తెలిపారు. ఆ గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఎటువంటి సహాయము కావాలన్నా నేను చేస్తూనే ఉన్నానని ఇంకనూ చేస్తానని పూర్తి బాధ్యత నాదేనని వారికి తెలిపిన వాళ్ళ అమాయకత్వాన్ని ఇతరులు ఆసరాగా తీసుకొని నన్ను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కోళ్ల ఫారం లో 120 మంది పనిచేస్తున్నారని వారికి ఉపాధి కల్పించినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఒకవేళ నిజంగా ఈ గ్రామ ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్నా, ప్రజానికానికి హానికరంగా ఉన్న , ఆరోపణలు నిజమని టెక్నికల్ టీం వచ్చి పరిశీలించి వారుకి అనుకూలంగా సర్టిఫై చేస్తే తప్పనిసరిగా ఈ కోళ్ల ఫారం తీసేస్తానని కరాకండిగా తెలిపారు. అనంతరం సూపర్వైజర్లు చంటి, ఎర్రి నాయుడు మాట్లాడుతూ ఈ కోళ్ల ఫారం ద్వారా 120 మంది కి ఉపాధి దొరికిందని ఎనిమిది సంవత్సరాల నుండి ఇక్కడ పనిచేస్తున్న వారికి ఎవరికీ ఎటువంటి అనారోగ్యం కలుగులేదని ఇప్పుడు సడన్ గా కోళ్ల ఫారం తొలగిస్తే మా గతి ఏంటని ప్రశ్నించారు.

30 కుటుంబాలు జనసేనలో చేరిక

విశాలాంధ్ర - డెంకాడ: ముంజేరు జనసేన పార్టీ కార్యాలయంలో సింగవరం పంచాయతీ పరిధిలోని మహంతిపేట, లెంకపేట, సింగవరం గ్రామాల నుండి వైఎస్ఆర్సీపీకి చెందిన 30 కుటుంబాల కార్యకర్తలు జనసేనలో చేరారు. ఈ చేరిక కార్యక్రమం నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి నాయకత్వంలో, సింగవరం పంచాయతీ జనసేన నాయకుడు దాడిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా లోకం నాగ మాధవి మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసే పార్టీ జనసేన. ప్రజల సేవకే మా ప్రతి అడుగు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగవరం జనసేన నాయకులు బోని నర్సింగ్, భావన గురునాథ రావు, బొల్లు లలితమ్మ, బోని అంజిబాబు, పైడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భీమవరం గ్రామంలో గ్రామసభ

విశాలాంధ్ర - గంట్యాడ: గంట్యాడ మండలం డికేపర్తి గ్రామపంచాయతీ శివారు గ్రామమైన భీమవరం గ్రామంలో బుధవారం ఉదయం 11 గంటలకు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ జరిగినది. గ్రామ సభలో కేంద్ర ప్రభుత్వ పథకాలు నూటికి నూరు శాతం అయ్యేవిధంగా అవగాహన కల్పించారు. గంట్యాడ మండల ఎంపీడీవో ఆర్ వి రమణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో పలు అంశాలపై వివరించారు.

వైభవ్ జ్యువలరీ సిబ్బంది రక్తదానం

విశాలాంధ్ర - రాజాం: వైభవ్ వ్యవస్థాపకులు గ్రంధి మనోజ్ కుమార్ 59 జయంతి సందర్భంగా రక్తదానం నిర్వహించిన రాజాం వైభవ్ జ్యువలరీ సిబ్బంది.ఎప్పుడూ వినియోగదారులకు విలువైన సేవలు అందించే వైభవ్ జ్యువలరీ ఉద్యోగులు తమలో ఉన్న దాతృత్వాన్ని సైతం బుధవారం రోజున చాటుకున్నారు. వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జనరల్ మేనేజర్ వి. రమేష్ చంద్ర రాయ్ పిలుపు మేరకు అదే విధంగా మెగా రక్తదానం శిబిరం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా రాజాం వైభవ్ జ్యువలరీ ప్రాంగణం లొ జరిగిన మెగా రక్తదాన శిబిరంలో సుమారు కొన్నియూనిట్లు పైబడి రక్తం దానం చేయడం జరిగింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కి దీన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎక్సైజ్ సిఐ ఆర్.జై భీమ్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కోత్తా సాయి, రెడ్ క్రాస్ ప్రతినిధులు పెంకి చైతన్య కుమార్, రాజాం వైభవ్ జ్యువలరీ మేనేజర్ రంజిత్ కుమార్, బాలరాజు, రాజశేఖర్, సతీష్,ఉద్యోగులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైభవ్ జ్యువలరీ ఫౌండర్ గ్రంధి మనోజ్ కుమార్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళు లర్పించారు. ఈ శిబిరాన్ని రాజాం ఎక్సైజ్ సి ఐ ఆర్.జైభీమ్, ఎస్బిఐ మేనేజర్ కె .శ్రీనివాస్ , రాజాం రెడ్ క్రాస్ చైర్మన్ కొత్త సాయి ప్రశాంత్ కుమార్ , జాతీయ యువజన పురస్కార గ్రహీత పెంకి చైతన్య కుమార్ , నంది ఉమా శంకర్ మరియు వైభవ్ జ్యువలరి మేనేజర్స్ రంజిత్ కుమార్, బాలరాజు తదితరులు ప్రారంభించారు.

అనుమతుల్లేని నిర్మాణాలను సహించం

విశాలాంధ్ర - విజయనగరం: అనుమతులు లేని నిర్మాణాలు, అక్రమ కట్టడాలను గుర్తించేందుకు నిరంతరం క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని ప్రణాళికా కార్యదర్శులను విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. బుధవారం సాయంత్రం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నగర క్రమబద్ధీకరణలో ప్రణాళిక కార్యదర్శులదే కీలక భూమికని అన్నారు. ప్రతిరోజు ఉదయం క్షేత్రస్థాయిలో పర్యటనలు చేపడుతూ అక్రమ నిర్మాణాలు, కట్టడాలను గుర్తించి వెంటనే నిలుపుదల చేయాలని చెప్పారు. అలాగే రహదారులపై భవన వ్యర్థాలు, ఇసుక, పిక్క వంటివి ఉండకుండా చూడాలన్నారు. ప్రణాళికాబద్ధమైన నగర నిర్మాణానికి మరింత కృషి చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్లు హరిబాబు, రమణమూర్తి, టిపిఓ అప్పలరాజు, టిపిఎస్ అనిత పాల్గొన్నారు.

ఐసీడీఎస్ సీడీపీఓలతో సమావేశం

విశాలాంధ్ర, విజయనగరం కంటోన్మెంట్: విజయనగరం జిల్లా పరిధిలో ఉన్న సిడిపిఓలతో బుధవారం ఐసిడిఎస్ పథక సంచాలకులు విమల రాణి సమీక్ష సమావేశం నిర్వహించారు. అంగన్వాడి హబ్ కేంద్రాలు పనిచేసే విధానం, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ స్కోర్ కార్డు, ఆధార్

క్యాంపలు, ఆధార్ అప్డేషన్, ముఖ ఆధారిత బాల సంజీవని పథకం అమలు, టీనేజ్ గర్భిణీలు కారణాలు, మత్తు పదార్థాలను యువత సేవించకుండా ఉండడానికి జరిపే అవగాహన కార్యక్రమాలు మొదలగు వాటిపై సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రథమ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ రమణ పాల్గొన్నారు

మద్యం సీసాలతో వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర - భోగాపురం : అనధికార మద్యం దుకాణాలపై (బెల్ట్ షాపులపై) దాడుల్లో భాగంగా మండలంలో పెదకొలువాడ గ్రామం కు చెందిన వ్యక్తిని 09 మద్యం (180 ఎమ్మెల్ పరిమాణం) గల సీసాలతో తో అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వి రవికుమార్ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై చంద్రమోహన్, కానిస్టేబుల్ ప్రతాప్, మహేశ్వరరావు పాల్గొన్నారు.

సెట్విజ్ ఇన్‌చార్జ్ సీఈఓగా వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర,విజయనగరం, కంటోన్మెంట్ : విజయనగరం, పార్వతిపురం మన్యం జిల్లాల సెట్విజ్ ఇంచార్జ్ సీఈవోగా క్రీడా అధికారి ఎస్ వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఉమ్మడి జిల్లాల క్రీడా అధికారిగా కూడా కొనసాగుతున్నారు. ఇటీవల జరిగిన యోగాంధ్ర కార్యక్రమాన్ని ఆయన విజయవంతం చేశారన్న ఉద్దేశంతో బాధ్యతలు కూడా అప్పగించినట్లు తెలుస్తోంది.

మంగళపాలెం చోరీ కేసులో మరో ఇద్దరి అరెస్ట్

మహారాష్ట్రకు చెందిన ముఠాగా గుర్తించిన పోలీసులు

విశాలాంధ్ర - కొత్తవలస : మండలంలోని మంగళపాలెం గ్రామంలో గత నెల 27వ తేదీన శ్రీగురుదేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీష్ బాబు ఇంట్లో జరిగిన భారీ చోరీ కేసులో మహారాష్ట్రకు చెందిన మరో ఇద్దర్ని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు తరలించినట్లు కొత్తవలస సిఐ షణ్ముఖరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంట్లోని పూజా మందిరంలో రాజరాజేశ్వరి అమ్మవారికి అలంకరించిన సుమారు 90తులాల సాంప్రదాయ బంగారు ఆభరణాలతో పాటూ రూ.5లక్షల నగదు అపహరణకు గురైన సంగతి పాఠకులకు తెలిసిందే. మహారాష్ట్రకు చెందిన పార్థిగ్యాంగ్ ఈ చోరీకి పాల్పడ్డారని విచారణలో తేలిందన్నారు. ఈ కేసులో ఇప్పటికే గట్ బోరి గ్రామం, మహెకర్ టౌన్ బుల్ దాన జిల్లా మహారాష్ట్ర కు చెందిన మొదటి ముద్దాయి మిదిన్ పిరోజీ పవర్(31) అనే వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిగా...ఆ గ్యాంగ్ లో మరో ఇద్దరిని తాజాగా అరెస్టు చేసినట్లు సిఐ వివరించారు.

మహారాష్ట్ర కు చెందిన అజిత్ మట్టు పవర్(23), అక్షయ్ లక్ష్మణ్ పవర్(21) అనే ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి.. వాళ్లను విచారణ చేసి.. విచారణ అనంతరం కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్ కు తరలించామని షణ్ముఖరావు వెల్లడించారు. చోరీకి పాల్పడ్డ మిగతా గ్యాంగ్ ను, ముద్దాయిలను త్వరలోనే అరెస్ట్ చేస్తామని ఈ మేరకు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - విజయనగరం కంటోన్మెంట్: వచ్చే నెల 05న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. బబిత బార్ అసోసియేషన్ సభ్యులతో, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులతో, ప్రతివాదులు, న్యాయవాదులతో బుధ వారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రమాద బీమా క్లెయిమ్ కేసులన్నీ జూలై 5 న జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని,అందుకు జాతీయ లోక్ అదాలత్ ను వేదికగా చేసుకుని ఎక్కువ కేసులు రాజీ చేసి కక్షిదారులకు డబ్బు సమయం వృథా కాకుండా చూడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా న్యాయవాదులు అందరూ ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాశ్వత చైర్మన్ పి దుర్గయ్య ,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఏ కృష్ణ ప్రసాద్ , విజయనగరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కలిసేట్టి రవి రవిబాబు,సీనియర్ న్యాయవాదులు తమన్న శెట్టి, బార్ అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

ఇచ్చిన హామీ కోసం ఎదురుచూపులు

విశాలాంధ్ర- మెంటాడ: బిరసాడ వలస గ్రామంలో గల కోళ్ల ఫారం ను తొలగించాలని జనసేన మండల అధ్యక్షుడు సంబ్బరపు రాజశేఖర్ ఆధ్వర్యంలో గత రెండు రోజుల క్రితం తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన ఆందోళనదారులకు సమస్య పరిష్కరించే విధంగా చేస్తానని 25వ తేదీ వరకు ఆగమని అధికారులు చెప్పడంతో ఈరోజు అధికారులు రాక కోసం ఎంతో ఎదురు చూసారు. బుధవారం రిలే నిరాహార దీక్షలో కూడా కోళ్ల ఫారం తొలగించండి మా జీవితాలను కాపాడండి అనే నినాదంతో దీక్షా ప్రాంగణం హోరెత్తింది. ఈరోజుతో సమస్య పరిష్కారం కాబోతుందన్న ఆశతో ఉన్న గిరిజనులకు నిరాసే ఎదురయింది. అధికారులు ఏం చెప్తారు అని ఎంతో ఆశతో ఎదురు చూశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ అరుణ్ కుమారి దీక్షా శిబిరంలో ని నాయకులతో మాట్లాడుతూ ఇక్కడ సమస్యను పై అధికారులకు తెలియజేశానని వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారని వారు

త్వరలో కమిటీని ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారని తెలిపారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ సమస్య పరిష్కార అయ్యే వరకు మా ఉద్యమం ఆగదని ఇంకా ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి రాజప్పల్ నాయుడు, వివిధ వర్గాల చెందిన నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోండ్రు ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర - రాజాం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి సహకారంతో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో జూన్ 29వ తేదీన రాజాం, భాష్యం స్కూల్ నందు మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఉపాధికల్పనలో భాగంగా ఎస్.ఎస్.సి,ఇంటర్మీడియట్ , డిగ్రీ,బి టెక్, ఏదయినా పీజీ లలో ఉత్తీర్ణత సాధించి,18 నుండి 35 సంవత్సరములు మధ్య ఉన్నటువంటి నిరుద్యోగ యువతియువకులకు,ఈ జాబ్ మేళా లో 26కు పైగా బహుళ జాతి కంపెనీలు హాజరు అయి అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీ లో ఎంపిక చేసుకోవటం జరుగుతుందన్నారు. ఈ సదావకాశన్ని నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగ పర్చుకోవాలి అని అన్నారు. ఆసక్తి కలిగిని నిరుద్యోగ యువతియువకులు తమ వివరాలను %https://naipun-yam.ap.gov.in వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, అడ్మిట్ కార్డు తో పాటుగా రెస్యూం,ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్, జెరాక్స్, 1 పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో హాజరు కావాలని, ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ తో పాటు ఏ.పి.ఎస్.ఎస్.డి.సి జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి జి.ప్రశాంత్ కుమార్ కోరారు. మరిన్ని వివరములకు 7286042743 లేదా టోల్ ఫ్రీ 9988853335 నుంబర్ కు సంప్రదించాలని పేర్కొన్నారు.

గ్రామీణ సర్వేయర్ల నిరసన

విశాలాంధ్ర - గంట్యాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ సంఘ సర్వేయర్ల సంఘం పిలుపుమేరకు స్థానిక గంట్యాడ మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన గ్రామ సర్వేయర్లు తమ సమస్యల పట్ల నేటి వరకు పరిష్కరించని కారణంగా ప్రభుత్వ పెద్దలకు మరియు అధికారులకు గంట్యాడ తహసీల్దార్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో తమ నిరసనను తెలియజేశారు. గంట్యాడ తాసిల్దార్ నీలకంఠేశ్వర్ రెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. నిరసన రూపంలో శాంతియుతంగా ప్రదర్శన జరిపారు. ముఖ్యంగా వారు పేర్కొన్న డిమాండ్లలో జీవో ఎంఎస్ నెంబర్ వన్ ప్రకారం హేతుబద్ధీకరణలో భాగంగా మిగిలిపోయిన సిబ్బంది , 4722మంది గ్రామ సర్వేయర్లు భవిష్యత్తుపై ప్రభుత్వము తక్షణమే దృష్టి సారించాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో గంట్యాడ మండల గ్రామ సర్వేయర్ల సంఘ అధ్యక్షుడు కెల్ల శివ, కార్యదర్శి సింగంపల్లి సురేష్ పాల్గొన్నారు.

నేషనల్ చెస్ చాంపియన్‌షిప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర విజయనగరం ఫోర్ట్: విజయనగరం మెసానిక్ టెంపుల్లో ఫైర్ స్కూల్, విజయనగరం ఆధ్వర్యంలో నిర్వహించిన "5వ% నేషనల్ చెస్ ఛాంపియన్షిప్ 2025" కార్యక్రమానికి దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల నుంచి పారా చెస్ క్రీడాకారులు హాజరుకావడం జరిగింది. ఈ కార్యక్రమాలు 28 వ తేదీ వరకు జరుగుతాయి. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు హాజరయి మొదటి చెస్ ఆటను ప్రారంభించి, తదుపరి పారా చెస్ క్రీడాకారు అందరి దగ్గరకి వెళ్లి వాళ్ళ ను పేరు, పేరునా పలకరించి వారికీ శు భాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా శాసన సభ్యురాలు మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పారా క్రీడాకారులకు ఎన్నో అవకాశాలను కల్పిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో అర్హత పరీక్షలు లేకుండా జీవో నెం. 4 ప్రకారం 3% రిజర్వేషన్ కూడా కల్పించడం జరిగింది. ఇది వారికి భవిష్యత్తులో మరిన్ని అవకాశాలను అందించగలదు అని తెలిపారు.

విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులుగా చక్రధర్

విశాలాంధ్ర చీపురుపల్లి: చీపురుపల్లి మండలం విశ్వబ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షులుగా మారోజు చంద్రశేఖర్ నీ సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం నాడు చీపురుపల్లి పట్టణములోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కమిటీ సమావేశం ఏర్పాటు చేసి కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడిగా సర్వసిద్ధి భాస్కరరావు కార్యదర్శిగా పట్నాల ఈశ్వరరావు సహాయ కార్యదర్శిగా బంగారు గోపి కోశాధికారిగా అనుపోజు రాము గౌరవ అధ్యక్షులుగా అనుపోజి వెంకటనారాయణ ముఖ్య సలహాదారుగా బోనుమతి

వీరాచారి 9 మంది కార్యవర్గ సభ్యులను ఎంపిక చేశారు. అదేవిధంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ సభ్యులుగా కొమ్ము నారాయణరావు లంకలపల్లి ఈశ్వరరావు రామకృష్ణ గిరి ఏ రమేష్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మండలానికి సంబంధించిన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.